# శంషాబాద్‌లో ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

అమ్మ నాన్న నన్ను క్షమించండి
మళ్లీ జన్మంటూ ఉంటే మీ కొడుకుగానే పుడతా
అంటూ సూసైడ్ నోట్
రాసి వడ్డె మధు ఆత్మహత్య
కేసు నమోదు చేసి దర్యాప్తు
చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు



వివరాలు 3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 27, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన

# ట్రాఫిక్ పోలీసులు



Just now
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
26 Oct 2025 - Page 5
ఆదివారం 26 అక్టోబర్ 2025
5

నంబర్‌ప్లేట్ లేకుండా ఏడాది నుంచి రోడ్డుపై భారీ వాహనం పార్కింగ్
స్థానికులు ఆందోళన, పోలీసుల నిర్లక్ష్యం పై ఆగ్రహం

సికింద్రాబాద్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):

Reply

రోడ్డు పై అడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాన్ని తొలగింపు
నిబంధనలో పాటించాలి ట్రాఫిక్ సిఐ సూచనలు





సికింద్రాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):సికింద్రాబాద్ పద్మారావు నగర్ ప్రాంతంలో గత కొంతకాలంగా నెంబర్ ప్లేట్ లేని భారీ వాహనం అక్రమంగా పార్క్ చేయబడి ఉందేది అనే అంశాన్ని ప్రజా జ్యోతి పత్రికలో వార్తగా ప్రచురించడంతో ట్రాఫిక్ పోలీస్ సీఐ వెంటనే స్పందించింది. సంబంధిత ట్రాఫిక్ సిబ్బంది ఆ వాహనాన్ని అక్కడి నుండి తొలగించారు. మెయిన్ రోడ్డు పై ఇలాంటి భారీ వాహనాలు పార్క్ చేయడం వలన వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని గుర్తించిన ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వార్తగా ప్రసారం చేసిన ప్రజా జ్యోతి పత్రికకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## అఖిల భారత ఆదాయపు పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శివిర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :దేశవ్యాప్తంగా ఉన్న ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులందరినీ ఒకచోట చేర్చుతూ అఖిల భారత ఆదాయపు పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శివిర్ 2025 అక్టోబర్ 25న హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) ఛైర్మన్ అధ్యక్షత వహించగా,సీబీడీటీ మెంబర్

3లో..





## అభిమానులను ఏకం చేసేందుకు స్టార్ ఫ్యాన్డమ్ యాప్ ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) : ఒకే డిజిటల్ వేదికపై దాదాపు 70 మిలియన్లకు పైగా ఎల్.ఎల్.పీ, క్రీడా సంఘాలు, సినీ ప్రము ఖులు, ప్రజా ప్రతినిధులను వారి అభివ రానులతో కలి పే ఒక క్రియాశీలమైన డిజిటల్ ఎకోసిస్టమ్ ద్వారా ఏకం చేయాలనే లక్ష్యంతో స్టార్ ఫ్యాన్డమ్ ఎల్.ఎల్.పీ(స్టార్ ఫండోమ్ ఎల్.ఎల్.పీ) బృందం డా. అశ్విని పునీత్

2లో..



# స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయ ప్రొ.డా.జాన్ పి.ఎ.ఇయొనిడిస్‌కు డాక్టరేట్

## -వోక్సెన్ యూనివర్శిటీ 5వ కాన్వొకేషన్‌లో 800 విద్యార్థులకు పట్టాలు ప్రదానం




**హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** వోక్సెన్ యూనివర్శిటీ 5వ కాన్వొకేషన్–2025 వేడుకను ఘనంగా నిర్వహించినట్లు వోక్సెన్ యూనివర్శిటీ చాన్సలర్ ప్రవీణ్ కె.పులా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వేడుకకు ప్రధాన అతిథిగా స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ప్రపంచ ప్రసిద్ధ గ్రీకు–అమెరికన్ వైద్య శాస్త్రవేత్త, రచయిత డా.జాన్ పి.ఎ.ఇయొనిడిస్ హాజరైనట్లు తెలిపారు. 2005లో ప్రచురించిన ఆయన ప్రసిద్ధ పేపర్ 'వై మోస్ట్ పబ్లిష్డ్ రీసెర్చ్ ఫైండింగ్స్ ఆర్ ఫాల్స్' ప్రపంచ వైద్య శాస్త్ర రంగంలో అత్యధికంగా ఉటంకించబడిన పరిశోధనలలో ఒకటని అన్నారు. పరిశోధన నమ్మకాన్ని, ఆధారితభరిత వైద్యాన్ని విస్తృతంగా పునర్ మూల్యాంకనం చేసిన ఈ కృషికి గాను వోక్సెన్ యూనివర్శిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు తెలిపారు. వోక్సెన్ యూనివర్శిటీకి చెందిన బిజినెస్, టెక్నాలజీ, ఆర్ట్స్, డిజైన్, లిబరల్ ఆర్ట్స్, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ స్కూళ్లలోని ఉండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, డాక్టరల్ ప్రోగ్రామ్‌లలో 800కు పైగా విద్యార్థులు తమ పట్టాలను స్వీకరించినట్లు తెలిపారు. వోక్సెన్ యూనివర్శిటీ వార్షిక నివేదిక–2025ను రిజిస్ట్రార్ అభిజిత్ షిరోద్కర్ విడుదల చేశారు.

# కమ్మ సంఘం కార్తీక మాస వనభోజనం లో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో జరిగిన కమ్మ సంఘం పఠాన్ చెరువు, బి. హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహెూత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్,సీనియర్ నాయకులు బండి రమేష్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహెూత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది ఒక శుభపరిణామం అని,కమ్మ సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి.కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని,తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని,ఒక కుటుంబం గా మేలుగుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి. హెచ్. ఇ.ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి,కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు,రాజా,సత్య, బి ఎల్ వి కుటుంబ రావు,అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఐఓటిపి డయాగ్నస్టిక్‌స్ విప్లవాత్మక 'ఎం-స్ట్రిప్' ఆవిష్కరణ

## -హైదరాబాద్‌లో రుతుక్రమ రక్తాన్ని ప్రాణరక్షక పరీక్షగా మార్చే ఆవిష్కరణ ప్రారంభం



**హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** భారతదేశ మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఒక వినూత్న అడుగుగా, భారతదేశపు తొలి రుతుక్రమ ప్యాడ్ ఆధారిత సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌ను ఐఓటిపి డయాగ్నస్టిక్, కిమ్స్ హాస్పిటల్స్–గచ్చిబౌలి సంయుక్తంగా ఆవిష్కరించినట్లు ఐఓటిపి డయాగ్నస్టిక్ వ్యవస్థాపకుడు, సీఈఓ వైభవ్ షిటోలే ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎం–స్ట్రిప్ ఆవిష్కర్త, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.సోమేష్ చంద్ర తో కలసి ఆయన మాట్లాడుతూ ఇరు సంస్థలు భాగస్వామ్యంగా 'ఎం–స్ట్రిప్' అనే డూ–ఇట్–యువర్ సెల్ఫ్(డిఐవై) రుతుక్రమ ప్యాడ్ ఆధారిత సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ను హైదరాబాద్‌లో ప్రారంభించామని తెలిపారు. ఈ ఆవిష్కరణ కిమ్స్ హాస్పిటల్స్ గచ్చిబౌలి క్యాన్సర్ అవగాహనా ఫోరం 'పింక్ పిక్నిక్' కార్యక్రమంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 600 మందికి పైగా క్యాన్సర్ బాధితులు, వారి కుటుంబ సభ్యులు, వైద్య నిపుణులు పాల్గొన్నట్లు తెలిపారు. కిమ్స్ హాస్పిటల్స్–గచ్చిబౌలి మహిళల క్యాన్సర్ నిపుణురాలు డా.భవ్య భయానా మాట్లాడుతూ ఈ ఆవిష్కరణ సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లో ఉన్న అడ్డంకులను తొలగించే పరిష్కారం అన్నారు. ఎం–స్ట్రిప్ ఆవిష్కరణకు భారత ఆరోగ్య మంత్రి జె.పి.నడ్డా తోపాటు ఫిలిప్పీన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ నుండి అంతర్జాతీయ గుర్తింపు పొందింది మధుసూదన్ సాయి, ఐఐఎమ్‌ఏ వెంచర్స్ మద్దతు తెలిపినట్లు చెప్పారు.

## బోయిన్‌పల్లి పల్లవి మోడల్ స్కూల్‌లో ఆర్.ఎస్.ఎస్ 100 ఏళ్ల శతజయంతి ఘనోత్సవాలు...

**బోయిన్‌పల్లి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఘనోత్సవాలను బోయిన్‌పల్లి పల్లవి మోడల్ స్కూల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు ధ్వజ ప్రమాణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిఖ్ విలేజ్ తాడ్ బండ్ వరకు "పద సంచాలన్" కార్యక్రమం చేపట్టారు.దారిపొడవునా హిందూ సమాజానికి చెందిన అభిమానులు, దేశభక్తులు స్వయం సేవకులపై పూల వర్షం కురిపించి నీరాజనం పలికారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ దళంగా అడుగులు వేస్తూ వందలాది స్వయం సేవకులు దేశభక్తి గీతాల నడుమ పరేడ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, స్వయం సేవక్ టి.ఎన్. మురారి, ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, సంతోష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## అభిమానులను ఏకం చేసేందుకు స్టార్ ఫ్యాన్డమ్ యాప్ ఆవిష్కరణ



**హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** ఒకే డిజిటల్ వేదికపై దాదాపు 70 మిలియన్లకు పైగా ఎల్.ఎల్.పీ, క్రీడా సంఘాలు, సినీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులను వారి అభిమానులతో కలిపే ఒక క్రియాశీలమైన డిజిటల్ ఎకోసిస్టమ్ ద్వారా ఏకం చేయాలనే లక్ష్యంతో స్టార్ ఫ్యాన్డమ్ ఎల్.ఎల్.పీ(స్టార్ ఫండోమ్ ఎల్.ఎల్.పీ) బృందం డా.అశ్విని పునీత్ రాజ్‌కుమార్ సహకారంతో స్టార్ ఫ్యాన్డమ్(పి.ఆర్.కే) యాప్‌ను కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ చేతుల మీదుగా విడుదల చేసినట్లు స్టార్ ఫ్యాండమ్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డా.సమర్థ రాఘవ నాగభూషణం ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఈ యాప్, సాంకేతికత, భావోద్వేగం, వినోదాన్ని ఒకే వేదికపై ఏకీకృతం చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానుల హృదయాలను కలిపి, వారి ప్రియ నటుల మధ్య శాశ్వతమైన డిజిటల్ అనుబంధాన్ని నిర్మించే వేదికగా నిలుస్తోందని అన్నారు.

## బోయినపల్లిలో వైభవంగా సామూహిక సుదర్శన నర్సింహా హెూమం

సామూహిక సుదర్శన నర్సింహా హెూమం పాల్గొన్న భక్తులు..



**బోయిన్ పల్లి, అక్టోబర్ 26. (ప్రజాజ్యోతి ):** బోయినపల్లి న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం వైభవంగా సామూహిక సుదర్శన నర్సింహ హెూమం జరిగింది. ప్రధాన అర్చకుడు పవన్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెూమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజతో హెూమం ప్రారంభమై, అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హెూమం, సుదర్శన శతకం, మాల మంత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, ఆశీర్వచనం తో హెూమం ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. హెూమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందించి భక్తుల కు ఆశీర్వచనాలు అందజేశారు. కార్తీకమాసం సందర్భమై ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున అభిషేకం, దీపారాధన, మహా హారతులు అనంతరం సాధారణ భక్తు లకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## మరణించిన స్నేహితుడి కుటుంబానికి స్నేహితుల అండ

### - మేమున్నామని భరోసా.. రూ. 15 వేల ఆర్థిక సాయం



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** మరణించిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచి మేమున్నామని భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పంది శ్రీను నెల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతినొందిన స్నేహితుని కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలన్న సంకల్పంతో 2015 – 2016 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా ముందుకొచ్చారు. ఆదివారం మరణించిన స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యపరిచి ఓదార్చారు. అనంతరం వారంతా కలిసి పోగుచేసిన రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి ఆదరణగా ఉండేలా కుటుంబీకులకు అందజేశారు. కుటుంబం ఓ కుమారుని, తామంతా ఓ మంచి స్నేహితున్నీ కోల్పోవడం బాధాకరమన్నారు. ఏ ఆపద వచ్చినా సాయం అందించడంలో తామెప్పుడు ముందుంటానని స్నేహితులంతా చెప్పారు.

# బోయిన్‌పల్లిలో పెద్ద ఎత్తున ఆర్ఎస్ఎస్ పథసంచలన్...

## ఘన స్వాగతం పలికిన బానుక నర్మద...



**బోయిన్ పల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) బోయిన్ పల్లి నగర్ వారి ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఘనంగా 'పథసంచలన్' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక పల్లవి మోడల్ స్కూల్ నుండి మొదలై బోయినపల్లి మార్కెట్ మీదుగా డైమండ్ పాయింట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్రమశిక్షణతో కూడిన ఈ ర్యాలీకి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు, ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్, మహంకాళి జిల్లా స్పోక్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్, డా. వంశ తిలక్, బీజేపీ వార్డ్ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారుల తనిఖీలు


**బ్యాంకాక్ నుండి వచ్చిన ప్రయాణికుడు అరెస్ట్**

**అతని వద్ద 4.15 కోట్ల విలువ చేసే 4.15 కిలోల**

**హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా విదేశాల నుండి హైడ్రోపోనిక్ గాంజాయిని అక్రమ రవాణా చేస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది.
డి ఆర్ ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్క సమాచారంతో ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు ఓ వ్యక్తి బ్యాంకాక్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తున్న ప్రయాణికుడిపై అనుమానం వచ్చి అతని అడ్డుకుని అతని లగేజీ బ్యాగ్ ను తనిఖీ చేయగా బ్యాగ్ లో అడుగు భాగంలో ముద్ద రూపంలో ఆకుపచ్చ రంగు పదార్థాన్ని కలిగి ఉన్న ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ముద్ద పదార్థాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా అది హైడ్రోపోని గంజాయిగా డిఆర్ఏ అధికారులు నిర్ధారించారు. ప్రయాణికుడి నుండి 4. 15 కోట్ల విలువ చేసే 4. 15 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్డిపిఎస్ చట్టం కింద ప్రయాణికుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అఖిల భారత ఆదాయపు పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శివిర్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా ఉన్న ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులందరినీ ఒకచోట చేర్చుతూ అఖిల భారత ఆదాయపు పన్ను ఆడిట్ సమావేశం చింతన్ శివిర్ 2025 అక్టోబర్ 25న హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) ఛైర్మన్ అధ్యక్షత వహించగా,సీబీడీటీ మెంబర్ (ఆడిట్, జ్యుడీషియల్) సహ-అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఎం. అనిల్ కుమార్, ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్ జనరల్ (దర్యాప్తు)ఆనంద్ బైవార్, ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అధికార పరిధికి సంబంధించిన చీఫ్ కమిషనర్లు, ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్లు (ఆడిట్) సహా అన్ని ప్రాంతాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ (ఆడిట్) (సీఏజీ)మోనికా వర్మ, హైదరాబాద్ డీజీఏ (సెంట్రల్) హేమ మునివెంకటప్పలూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆదాయపు పన్ను శాఖ ఆడిట్ ప్రణాళికను బలోపేతం చేయడం గురించిన ఆత్మపరిశీలన, చర్చలు, ఆవిష్కరణలకు చింతన్ శివిర్" ఒక జాతీయ వేదికగా నిలిచింది. పారదర్శకత, సామర్థ్యం,జవాబుదారీతనం కోసం ఆడిట్‌ను బలోపేతం చేయడం నూతన విధానాలను అర్థం చేసుకోవడం, అమలు చేయడం అన్న అంశంపై చర్చలు జరిగాయి. ఆడిట్ నాణ్యతను మెరుగుపరచడం డేటా విశ్లేషణలను పెంచ డం రెవెన్యూ ఆడిట్, అంతర్గత ఆడిట్, ఫీల్డ్ ఫార్మేషన్స్ మధ్య సమన్వయాన్ని పెంపొందించడంపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి. కీలక ఆడిట్ ఇతివృత్తాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. ఆడిట్ ప్రక్రియల నాణ్యత, కచ్చితత్వం, ఔచిత్యాన్ని పెంపొందించడం కోసం ఉత్తమ పద్ధతులు, వినూత్న ఆలోచనలను పంచుకోవడాన్ని ఈ సమావేశాలు సులభతరం చేశాయి. సీబీడీటీ ఛైర్మన్ తనప్రారంభోపన్యాసంలో... పన్నులకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియల నిర్వహణలో పారదర్శకత, సామర్థ్యం, జవా బుదారీతనాన్ని నిర్ధారించడానికి ఆడిట్ ఒక ముఖ్యమైన సాధనం అని వ్యాఖ్యానించారు. ఆడిట్ నాణ్యతను బలోపేతం చేయడానికి, సాంకేతికతను ఉపయోగించుకోవడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంతో ఈ సమావేశం ముగిసింది. ముగింపు వ్యాఖ్యలుసీబీడీటీ మెంబర్ (ఆడిట్, జ్యుడీషియల్) తన ముగింపు ప్రసంగంలో... ఈ శిబిరంలో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్న అధికారులను ప్రశంసించారు. ఆడిట్ ప్రక్రియల్లో నిరంతర మెరుగుదల అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు. ఆడిట్ అనేది కేవలం అంచనా తర్వాతి ప్రక్రియ మాత్రమే కాదనీ... పన్నుల వ్యవస్థ ప్రభావం, సమగ్రత, పారదర్శకతను మెరుగుపరిచే ప్రయత్నాలను బలోపేతం చేసే ఒక కీలక అభిప్రాయ విధానమని అని ఆమె వ్యాఖ్యానించారు. సమావేశంలో చర్చించిన ఆలోచనలను ఆచరణాత్మకంగా దశల వారీగా అమలు చేసేందుకు కృషి చేయాలనీ,సీబీడీటీ చైర్మన్ ప్రకటించిన స్పెషల్ ఆడిట్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొనాలని క్షేత్రస్థాయి సంఘాలకు ఆమె విజ్ఞప్తి చేశారు. సమగ్రమైన, ప్రభావవంతమైన ఆడిట్ వ్యవస్థను నిర్ధారించడానికి అంతర్గత ఆడిట్, రెవెన్యూ ఆడిట్, ఫంక్షనల్ యూనిట్ల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.




# సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయాలి.

**శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్.**




**మొయినాబాద్ :అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** ఆదివారం సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు, రేశ్వంత్ చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారంతో మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను సందర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్,చరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతుందని ఆరోపించారు. టీవీ, పేపర్స్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు . మొయినాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు లేవని అన్నారు. వెంటనే డి ఈ ఓ, ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ నాయకులు, సాయి, మని గౌడ్, హర్ష, వినీత్, బన్నీ గౌడ్, అభి, భాను ప్రసాద్, వరుణ్ సందేశ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

**అమ్మ నాన్న నన్ను క్షమించండి**

**మళ్లీ జన్మంటూ ఉంటే మీ కొడుకు గానే పుడతా**

**అంటూ సూసైడ్ నోట్ రాసి వడ్డె మధు ఆత్మహత్య**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రేమ విఫలమై తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీ రాళ్లగూడలో చోటుచేసుకుంది. ఆర్జీఐఏ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా అమరచింత మండలం ధర్మపురం గ్రామానికి చెందిన పిర్యాదు దారుడు వడ్డె మహేష్ అతని తల్లిదండ్రులు, తమ్ముడు (మృతుడు) వడ్డె మధు అందరూ బతుకుదెరువు కొరకు ఐదు సంవత్సరాల క్రితం శంషాబాద్ రాళ్ల గూడా లోని ఇంద్రారెడ్డి కాలనీలో నివాసం అంటూ జీవిస్తున్నామని, వడ్డే మధు (26) ఆదివారం తెల్లవారుజామున ఇంద్రారెడ్డి నగర్ లోని నివాసముంటున్న ఇంటి పక్కన పశువుల పాకలో షెడ్డుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, ఘటన స్థలానికి చేరుకున్న ఆర్జీఐఏ పోలీసులు మృతదేహాన్ని క్రిందికి దించి ముచ్చట్లు కొత్త ఆధారాలు సేకరిస్తున్నకు అతని వద్ద సూసైటీ నోట్ లభించింది దాన్ని స్వాధీనం చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేయగా మృతుడు వడ్డె మధు కొన్ని రోజులుగా ఓ యువతిని ప్రేమిస్తున్నానని ఆమె ఇటీవల మధును దూరం పెట్టిందని. ఈ నేపథ్యంలో యువకుడు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. పశువుల పాకలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి వద్ద ఓ సూసైడ్ నోట్ లో వ్రాసి ఉంది. అందులో యువతి ప్రేమే విఫలం కావడంతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలియజేశాడు. ఐ లవ్ యు అమ్మ నాన్న అంటూ మళ్లీ జన్మంటూ ఉంటే మీకే పుడతాను అమ్మానాన్న అంటూ మధు తన లెటర్లో రాశాడు. నా అంత్యక్రియలకు స్నేహితులందరూ రావాలి అంటూ లెటర్లో రాసుకున్నాడు.



# మంచి మనసున్న మహోన్నత నాయకుడు మధుయాష్కి

## -రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ శ్రీనివాసపురం కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాం రెడ్డి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నివాసయోగ్యమైన ప్రాంతమని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో తాను అమెరికాలో సంపాదనను, ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగినవాడిగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో సమస్యలను తన బాధ్యతగా పరిష్కరిస్తున్నానని పేర్కొన్నారు. ఎల్బీనగర్ లో అన్ని సమస్యలు పరిష్కరించానని, ఇక ఏ సమస్యలు లేవని ఎన్నికలప్పుడు స్థానిక ఎమ్మెల్యే చెప్పుకున్నాడని కానీ రోడ్లు, డ్రైనేజీ, వరద ముంపు, మంచినీరు, చెత్త సేకరణ తదితర సమస్యలు ప్రజలు చెబుతుండడం చుస్తే, ఇక ఎక్కడ అభివృద్ధి చేసినట్లు అని ప్రశ్నించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత భారీగా నిధులు వస్తున్నాయని, జిహెచ్ఎంసి లోనే వనస్థలిపురం డివిజన్ కు అత్యధికంగా నిధులు తీసుకువచ్చే అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు వివరించారు. సీనియర్ సిటిజన్స్ ఒంటరితనంగా బాధపడకుండా కమ్యూనిటీ హాళ్లలో క్యారం చెస్ లాంటి వ్యాపకాలతో కాలక్షేపం చేసినప్పుడే మంచి ఆరోగ్యంగా ఉండగలరని సూచించారు.

మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ హ్యామ్ రోడ్లు ప్రాజెక్టు ద్వారా ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో రూ. 270 కోట్లతో రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్పేట వరకు ఫ్లై ఓవర్ తో కూడిన మెట్రో రైల్ రాబోతుందని, రూ. 650 ఓట్లతో డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మధుయాష్కి సహకారంతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. వనస్థలిపురంలో హుడా ఆడిటోరియం ప్రాంగణంలో మినీ రవీంద్ర భారతి నిర్మించేందుకు మధు యాష్కి సహకారంతో సీఎం గారిని కలబోతున్నట్లు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీరు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల మధ్యలో ఉండి పని చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా డివిజన్లోని వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడి తమ సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమ లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు బుడ్డ సత్యనారాయణ పన్యాల జైపాల్ రెడ్డి మేఘవత్ గణేష్ నాయక్ దేవాలయ కమిటీ డైరెక్టర్ కంచర్ల కవిత నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి , భాను , వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గోపాల్ రెడ్డి హరీందర్ రెడ్డి, సతీష్, రవీంద్రనాథ్, మాధవరెడ్డి, రమేష్ రెడ్డి, నర్సిరెడ్డి, జయంత్ రెడ్డి, భూపతిరెడ్డి, రఘువీర్ రెడ్డి చిన్న యాదవ్, విష్ణు, లక్ష్మీనారాయణ, ఖాదర్, రవి, అజయ్ యాదవ్, సుఖ్ జీవన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, సాయి కిరణ్, చెన్నారెడ్డి చంద్రారెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రంలో మహిళ అదృశ్యం... గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు

**-శభాష్ పోలీస్.. అంటూ కొనియాడిన కేరళ పోలీస్ బృందం...!**

**-బాలానగర్ పోలీసుల అద్భుత సమన్వయంతో మిస్సింగ్ కేసు సుఖాంతం**

**-సైబరాబాద్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానంపై ప్రశంసలు**



**బాలానగర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక మహిళ అదృశ్యం కేసు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లో సుఖాంతమైంది. తన భార్య కనిపించడం లేదంటూ ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేరళ పోలీసులు, దర్యాప్తులో భాగంగా సేకరించిన సాంకేతిక ఆధారాల ద్వారా ఆ మహిళ ఆచూకీ హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కేరళ పోలీస్ సిజు నేతృత్వంలో రాజేష్, జాయిష్, రీజని అనే నలుగురు కేరళ పోలీసు సిబ్బంది మఫ్టీలో శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. వారు బాలానగర్ సీఐ టి. నరసింహా రాజును కలిసి విషయం వివరించి తమకు సహాయం చేయాల్సిందిగా కోరారు. ఇన్‌స్పెక్టర్ నరసింహా రాజు వెంటనే స్పందించి సిబ్బందిని కేరళ బృందానికి సహాయకులుగా కేటాయించడమే కాక, సాంకేతిక అంశాల్లో కీలక సహకారాన్ని అందించారు. రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలు అత్యున్నత సమన్వయంతో పనిచేయడంతో, గంటల వ్యవధిలోనే అదృశ్యమైన మహిళ ఆచూకీ లభించింది. పోలీసులు ఆ మహిళను ప్రోటోకాల్ ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచి అనంతరం కేరళకు తరలించారు. కీలకమైన ఈ కేసులో చివరి నిమిషంలో సహాయం కోరినప్పటికీ, బాధ్యతగా తీసుకుని సహకరించిన బాలానగర్ పోలీసులకు కేరళ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. “నిమిషాల వ్యవధిలోనే కేసు పరిష్కారం కావడం ఎంతో సంతోషకరం” అని బాలానగర్ సీఐ నరసింహా రాజు తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ ఆపరేషన్‌లో గ్రౌండ్ లెవెల్‌లో కీలకపాత్ర పోషించిన ప్రతి పోలీసు సిబ్బందిని కేరళ బృందం ప్రశంసించారు.

# జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపు ఖాయం

**-బిజెపి సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్**

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ కొమురయ్య తో కలిసి ప్రచారం నిర్వహించిన గౌండ్ల కృష్ణ గౌడ్**




**చేవెళ్ల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని బిజెపి సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా గడప గడపకు బిజెపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం అన్నారు. బిజెపి గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అంటూ కరపత్రాలను పంచుతూ గడప గడపకు స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బిజెపికి ఓటు వేసి జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి నాయకులు కరికే శ్రీనివాస్ కాడికి రవీందర్ జోడపోతుల శ్రీనివాస్ గౌడ్ సామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులపై భంగపాటును సహించం

**ముదిరాజ్‌ల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం జాతి అభ్యున్నతే ధ్యేయం**

**బి ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** ముదిరాజులపై భంగపాటును సహించమని, ఆత్మగౌరానికి దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తిరిగి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని, అది మంత్రులైన ఇతర కుల సంఘాల పెద్దలైన మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలని, రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న ముదిరాజుల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం చేయడం తమ కర్తవ్యం మనీ, జాతి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్ పైల్వాన్ ఆదివారం స్పష్టం చేశారు. బి సి డి నుండి ఏలోకి మార్చే వరకు తమ పోరాటం ఉంటుందని, దీనివల్ల ముదిరాజు యువత ఉద్యోగ ,ఉపాధి ,రక్షణ ,విద్య ,ఆర్థిక స్వాలంబనను కోల్పోతున్నారని సాధన దిశగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. పళ్ళ తోటలో మత్స్య సంపద సౌకర్యాలకు రుణాలు వస్తువులను, సబ్సిడీల కింద తమ కులస్తులకు అందించాలని దానికోసం మంత్రి శ్రీహరి ద్వారా విన్నవించనున్నట్లు లల్లు చెప్పారు. హక్కుల సాధన కోసం చిత్తశుద్ధితో ముందు కదులుతామని ముదిరాజ్ కులస్తులు సైతం సంఘటితంగా తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాష, నరహరి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతిఘటిద్దాం

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్

## సిపిఎం కార్యాలయంలో పాష నరహరి 36వ వర్ధంతి చిత్రపటాలకు నివాళు లర్పించిన సిపిఎం నాయకులు

**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** సిపిఐఎం జిల్లా ఉద్యమ నిర్మాతలు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాతలు కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 36వ వర్ధంతి సందర్భంగా రాగన్నగూడలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద అమరులు పాషా నరహరి గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, సుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ మాట్లాడారు. అనేక గ్రామాల్లో దున్నేవానికి భూమి కావాలని చేసే వారికి పని కావాలని పనికి తగ్గ ఫలితం రావాలని ప్రజలందరినీ కూడగట్టి అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర మహబూబ్ పాషా నరహరిదన్నారు. వారు చేసిన పోరాటం ఫలితంగా అనేక గ్రామాల్లో వేలాది ఎకరాలు ప్రభుత్వ గైరాన్ పోరంబోకు భూముల పంపిణీ జరిగిందని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ విధానం మారిందని పాలకవర్గాల విధానాల వల్ల కార్మిక వర్గం అనేక హక్కులను కోల్పోతున్నారని శ్రమదోపిడికి గురవుతున్నారని దేశ సంపదంత కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు ధారాధత్వం చేస్తున్నారని అన్నారు పాషా నరహరి స్ఫూర్తితో పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించే పద్ధతుల్లో పోరాటాలను తీవ్రతరం చేయాలని అప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళు లర్పించిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ జె ఆశీర్వాదం ఐ భాస్కర్ కే అరుణ్ కుమార్ నాయకులు ఏ భాస్కర్ రెడ్డి మాధవరెడ్డి ఐ కృష్ణ కే సత్యం పగిళ్ల మధు సుధాకర్ నవీన్ నాగయ్య నక్కల్ల యాదగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని ఈ అభివృద్ధిని కొనసాగించేలా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఆదివారం మధురానగర్ డివిజన్లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హాజరయ్యారు. ఆయనతోపాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అండగా ఉంటుందని వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కార్యకర్తలు నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పోలీస్ కమేమరేషన్ డే సందర్భంగా వ్యాసరచన పోటీ

### డ్రగ్స్, మత్తుపదార్థాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం ముఖ్యలక్ష్యం గోపాలపురం సిఐ



**సికింద్రాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** పోలీస్ కమేమరేషన్ డే వారోత్సవాల భాగంగా గోపాలపురం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ముప్పు నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలి" అనే అంశం పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆష్రయ బాలతేజస్ రైన్బో హెూమ్ లో నిర్వహిం చరు. ఈ వ్యాసరచన పోటీలు సుమారు 40 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, డ్రగ్స్ వల్ల కలిగే హానికారక ప్రభావాలు వాటి నివారణలో తమ అవగాహనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్ వ్యసనం పట్ల జాగృతి పెంచడమే కాకుండా మాదకద్రవ్యరహిత సమాజం నిర్మాణానికి పోలీస్ శాఖ కృషి చేస్తున్నారు గోపులాపురం పోలీస్ స్టేషన్ సిఐ తెలిపారు .

## ప్రయాణికుల భద్రత కోసమే చెట్ల కొమ్మలు తొలగింపు

### - ఎస్ఐ మధు



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే రహదారుల్లో ఏపుగా దట్టంగా పెరిగిన చెట్ల కొమ్మలను చెట్ల పొదలను తొలగిస్తున్నామని ఎస్సై మధు చెప్పారు. ఆదివా రం ఎస్సై మధు ఆధ్వర్యంలో పలువురు పోలీసులు కొత్తపల్లి, తమ్మలోనిగూడలో రోడ్డుపై ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను డోజర్లతో, జెసిబిలతో తొలగించారు. నిత్యం రహదారుల్లో వాహనాల్లో ప్రయాణికులు ఎందరో తమ రాకపోకలు కొనసాగిస్తారని వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వారి సురక్షిత ప్రయాణం కోసమే చెట్ల కొమ్మలను పొదలను తొలగించినట్లు చెప్పారు. ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రజోపయోగ పనులపై పలువురు నాయకులు పోలీసుల్ని ప్రశంసించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలో పాల్గొనొద్దనే నామినేషన్ల తిరస్కరణ

- ఫార్మాసిటీ ఉద్యమ నాయకురాలు కవుల సరస్వతి
- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గణేష్
- ఫార్మాసిటీ స్తూపం వద్ద ఆ రైతుల ఆందోళన నిరసన
- నామినేషన్ వేసేందుకు మొదటినుంచే అవరోధాలు
- అఫిడవిట్లో ఖాళీల వల్లే నామినేషన్ల తిరస్కరణ
- ఖాళీలున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ
- తిరస్కరణ కచ్చితంగా కుట్రపూరిత వ్యవహారమే



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** ఫార్మా రైతులు ఉప ఎన్నికలో పాల్గొనొద్దనే కుట్ర పూరితంగా నామినేషన్లని తిరస్కరించారని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకులు రైతులు చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్లు వేసిన 12 మంది రైతులు ఇతర రైతులతో కలిసి ఆదివారం మేడిపల్లి లోని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట స్థూపం వద్ద ఆందోళన, నిరసన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త



కవుల సరస్వతి, నాయకులు కానమోని గణేష్ ఇతర రైతులు మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్లు వేసామని చెప్పారు. మొదటినుండి నామినేషన్లు వెయ్యకుండా కాంగ్రెస్ సర్కార్ అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందన్నారు. ఎలక్ట్రోరల్ రోల్స్ ఇచ్చేందుకు ఆర్డిఓ మొదట నాలుగు రోజులుగా తిప్పించుకొని నిరాకరించారన్నారు. అయినా సర్టిఫికెట్ ఇచ్చేవరకు కదిలేది లేదని రైతులంతా అక్కడే భీష్మించుకొని కూర్చోవడంతో చేసేదేమీ లేక ఎలక్ట్రోరల్ రోల్ ఇచ్చారని చెప్పారు. ఫార్మా రైతులు ఉప ఎన్నిక బరిలో ఉంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందనే రైతుల నామినేషన్లు తిరస్కరించారని చెప్పారు. తిరస్కరణకు కారణాలు అడిగి తెలుసుకున్నామని అఫిడవిట్లో సమాచారం పొందుపరచకుండా ఖాళీగా ఉంచడం వల్లే తిరస్కరించామని చెప్పారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అఫిడవిట్లలో కూడా అలాగే ఖాళీలు ఉన్నాయని అయినా నామినేషన్లు స్వీకరించారని అన్నారు. ఈ విధంగా తిరస్కరించడం కచ్చితంగా కుట్రపూరితంగా వ్యవహరించడమే అన్నారు. ఓవైపు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని చెబుతూనే ప్రభుత్వమే ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుంటే ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నామినేషన్ల తిరస్కరణ విషయమై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు అన్ని కష్టాలే

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలి
- శంషాబాద్ మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్
- శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు అన్ని కష్టాలే ఉన్నాయని శంషాబాద్ మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ అన్నారు.

బిఅర్ఎస్ ఆదేశాలతో రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సూచనల మేరకు ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు గ్రామస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో చేతగాని కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలే కాకుండా అన్ని రంగాల ప్రజలు ఎంతో నష్టపోయాలని అన్నారు. రియల్ ఎస్టేట్ కుప్పకూలి పోయిందని రాష్ట్రం లో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని గ్రామ గ్రామాన వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిఅర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో వార్డు స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అనింటిని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిద్యాల శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంటా సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సత్యనారాయణ గౌడ్, నాయకులు బిక్యా నాయక్, బొగ్గుల లక్ష్మయ్య, వెంకటయ్య రాజు, దాస్, గోవింద్, గౌతమ్, రవి, నరేష్, విద్యాచరణ్, రాజు, శ్రీనాథ్, అంజయ్య, గోవింద్, లక్ష్మణ్, కుమార్, అజామ్, జంగయ్య, కుమార్, నరసింహ, శేఖర్, ఆంజనేయులు, కృష్ణ, చెన్నకేశవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల విషయంలో వెనక్కు తగ్గేది లేదు

- ముక్తకంఠంతో చెప్పిన మొండిగౌరెల్లి రైతులు
- ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధం.. భూములు మాత్రం ఇవ్వం
- భూములు ఇచ్చేది లేదంటూ రైతులంతా సమావేశం
- మరోమారు రైతుల సమావేశం కార్యాచరణ ప్రకటన



**యాచారం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** ప్రాణాలైనా పణంగా పెడతామని భూములు మాత్రం ఇచ్చేది లేదని రైతులంతా ముక్తకంఠంతో చెప్పారు. మొండిగౌరెల్లిలో 19, 68, 127 సర్వే నెంబర్లలో 821 ఎకరాల భూ సేకరణకై ఈ నెల 23న భూసేకరణ కోసం అభిప్రాయ సేకరణ సభ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భూ సేకరణకు భూములు ఇచ్చేది లేదంటూ రైతులంతా మరో మారు ఆదివారం గ్రామపంచాయతీ వద్ద సమావేశమయ్యారు. పలువురు రైతులు మాట్లాడారు. భూ సేకరణ చేస్తామని చెప్పి నోటిఫికేషన్ ఇచ్చి బలవంతంగా భూములను సేకరిస్తామంటే భూముల విషయంలో మాత్రం వెనక్కు తగ్గేదే లేదని చెప్పారు. ఈ ప్రాంతంలోని రైతులంతా వ్యవసాయమే ప్రధానంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని భూములను సేకరిస్తే ఎలా బతకాలని మండిపడ్డారు. అనాదిగా పూర్వికుల నుండి సంక్రమిస్తున్న భూముల్ని నేటికీ సాగు చేసుకుంటున్నామన్నారు. ఏదేమైనా భూముల్ని ఇచ్చేది లేదని కరాకండిగా చెప్పారు. రైతులంతా భూములు ఇవ్వకుండా ఉండేందుకు త్వరలోనే మరో మారు రైతులంతా సమావేశమై కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ, మాజీ మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ రైతులంతా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే

**- జర్నలిజంలో నైతికత అవసరం**
**- డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి**
**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పత్రికలు ఎన్ని వచ్చినా, పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆ పత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు. ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం, నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి, నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో, విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం, వార్తా మూలాలను ధృవీకరించుకోవడం, నిష్పాక్షికంగా నివేదించడం, సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని, ఆవైపుగా మీడియా సంస్థలు, జర్నలిస్టులు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఐజీ రమేష్ రెడ్డి, గజల్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్, హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేలలో డ్రోన్ కెమెరాల వెలుగులు

**-ఏం జరుగుతుందంటూ భయాందోళనలో ప్రజలు**
**-ఆకాశం వైపు చూస్తున్న ప్రజలు!**
**-గ్రామాలలో డ్రోన్ కెమెరా పై ఆరా పెద్దేముల్ ఎస్సై వినయ్ కుమార్**



**తాండూరు అక్టోబర్ 26 ప్రజా జ్యోతి:** – గత వారం రోజులుగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల పై రాత్రి వేళలో ఆకాశంలో చెక్కర్లు కొడుతున్న డ్రోన్ కెమెరాలపై గ్రామీణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న పెద్దేముల్ ఎస్సై వినయ్ కుమార్ రాత్రి వేళలో ఆకాశం పై వెలుగులు చిమ్ముతూ తిరుగుతున్న డ్రోన్ కెమెరాలపై ఆరా తీసేందుకు గాను పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, సిద్ధన్నమడుగు తాండ, ఎర్రగడ్డ తాండ, ఆత్కూర్, నర్సాపూర్, రుద్రారం, తదితర గ్రామాలను సందర్శించిన ఎస్సై డ్రోన్ కెమెరాలపై నిఘా పెట్టేందుకు గాను డ్రోన్ కెమెరాలపై సమాచారం సేకరించడం కోసం ఆయా గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అసలు డ్రోన్ కెమెరాలు ఎక్కడి నుండి వచ్చాయి. ఎవరు ఆపరేట్ చేస్తున్నారు అనే దానిపై పోలీసులు నిఘా పెట్టినట్లు ఎస్సై వినయ్ కుమార్ వెల్లడించారు. అదేవిధంగా డ్రోన్ కెమెరాలు రాత్రి వేళలో కనిపించిన ప్రాంతాలలోని ప్రజలు గమనించి తగిన సమాచారం ఇవ్వాలని సూచించినట్లు ఎస్సై వివరించారు.


# గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

**- దోమ ఎస్సై వసంత్**
**- సీసీ కెమెరాల ఏర్పాటుకు 25,000 విరాళం అందజేసిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్**




**దోమ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి ) :** గ్రామలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని దోమ ఎస్సై వసంత్ అన్నారు. మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్ఐ వసంత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వసంత్ మాట్లాడుతూ.. ఒక్కసీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు,దాతలు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా అయినాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ 25 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



**దోమ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలో ని తిమ్మాయిపల్లి సాయిగణేష్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు వర్త్య రుక్కిబాయి,బాబు నాయక్ కూతురు రేష్మ వివాహ వేడుకల్లో రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వధూవరులను దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య ,చాపల లక్ష్మయ్య,మైలారం రాజునాయక్,ఉప సర్పంచ్ కొత్త జంగయ్య,ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య,వెంకట్ రామ్ రెడ్డి,కొత్త చంద్రయ్య,చాపల శ్రీనివాస్,నీరటి కిష్టయ్య, చాపల హనుమయ్య,కొత్త అంజిలయ్య, సుదర్శన్ రెడ్డి,బాబార్,మల్గస్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి జరగాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలి,

**- బిజెపి నాయకులు వడ్ల వెంకటేశం చారి**



**ధారూర్ అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)** తెలంగాణలో రబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల పరిదిలోని మోమిన్ కాలాన్ బీజేపీ నాయకులు వడ్ల వెంకటేశం చారి,ఓ ప్రకటనలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాభోవు ఎన్నికలలో ఓటర్లు తగిన బుద్ధి చేపలని ప్రజలను కోరారు,గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని బిజెపి బలపరిచే అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉచిత రేషన్ బియ్యం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాది కూలిలాకు 250.రూపాయల ఒక్క రోజుకు వస్తున్నాయని ప్రతి రైతుకి ఎకరాకు 2000,చొప్పున సంవత్సరానికి రెండు దఫాలుగా చేలిస్తునారని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం,ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గ్రామలలో బీజేపీ అభ్యర్థులు సర్పంచ్ గా,ఎంపిటిసి లుగా, జడ్పీటీసీ లుగా గెలిపించుకోవాలని తెలంగాణలో ఒక్కసారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయమని అడిగే అర్హత లేదని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని కాషాయపు జెండా ఎగరవేస్తామని అన్నారు,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు మహమ్మద్ సలావుద్దీన్,



**ధారూర్ అక్టోబర్ 26( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానం గారి అనంతయ్య, మాజీ ఎంపీటీసీ కానంగారి జగదేవి కుమారుడు శ్రీకాంత్, లక్ష్మి(కీర్తన)వివాహం తాండూర్ లోని సీతారాంపేట్ గగరాణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో హైదరాబాద్ లోని ఫాతేనగర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంబడి వికారాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ మహ్మద్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అకిల్,నజీర్,అంజత్ జావిద్,తదితరులు ఉన్నారు,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,

**ధారూర్ అక్టోబర్ 26( ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానం గారి అనంతయ్య, మాజీ ఎంపీటీసీ కానంగారి జగదేవి కుమారుడు శ్రీకాంత్, లక్ష్మి(కీర్తన)వివాహం తాండూర్ లోని సీతారాంపేట్ గగరాణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహ మహొత్సవ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఎమ్మెల్యే వెంబడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ 12వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాములు,తదితరులు ఉన్నారు.

